# పాపం తోడేలు

మూడు మేకలు ఒకచోట నివసిస్తూ ఉండేవి. ఆ మూడు వంతెనకి అవతల ఉన్న గుట్టదగ్గర రకరకాల ఆకులను తిని జీవించసాగాయి.

అటుగా వచ్చిన ఓ తోడేలు కన్ను వాటి మీద పడింది. కాపువేసి పట్టుకోవడానికి వంతెన కింద నక్కింది.

ఇంతలో ఓ మేక అటుగా రాసాగింది.

"రా .... రా .... నీ కోసమే చూస్తున్నాను. నిన్ను సుష్టుగా భోంచేస్తాను " అంది చటుక్కున ఇవతలి తోడేలు.

మేక భయపడిపోయింది.

"నన్ను తింటే నీ ఆకలేమి తీరుతుంది. నేను చాలా చిన్న దానిని. వెనక నాకన్నా పెద్ద మేక వస్తోంది. దాన్ని తింటే నీ ఆకలి తీరుతుంది. ఈ లోపల నేను వెళ్ళి ఆకులు అలములు తిని వస్తాను " అంది మేక



సరేనంది తోడేలు.

రెండో మేకని కూడా అడ్డగించింది తోడేలు.

' నాకన్నా పెద్ద మేక వెనుక వస్తోంది ' అంటూ అదీ తప్పించుకుంది.

ఇవి రెండూ వెళ్ళి స:ష్టుగా ఆకులలములు తిని వెనక్కి వచ్చే సరికి పెద్ద మేక వస్తూ కనిపించింది.

తోడేలు దానికి ఎదురువెళ్ళ బోయింది.

" నేనెంతగా బలిసున్నానో చూశావు గదా1 నా కొమ్ములతో నీ కళ్ళు పీకివేయ గలను. గట్టిగా ఒక్కసారి 'ఢీ' కొట్టానంటె పచ్చడై పోతావ్!" అంటూ తోడేలు మీదకి ఉరికింది ఆ పెద్ద మేక.

తోడేలు కొద్దిగా జంకింది.

ఇంతలో వెనకనించీ వచ్చిన మేకలు రెండూ దాన్ని బలంగా ముందుకు తోశాయి. తోడేలు వంతెన కింద ప్రవహిస్తున్న నీటిలో పడి కొటుకుపోయింది.

చూశారా! ఐకమత్యంతో ఉంటే ఎంత పెద్ద శత్రువునైనా ఎదుర్కోవచ్చు!!

Stories for kids- Hudnreds of telugu books.. Just a click away- www.telugubooks.tk
Listen telugu audio books online.
Free telugu books. Telugu Pdf books online…